**Andhra Jyothi**

# సివిల్స్ ప్రిలిమినరీ ఫలితాల విడుదల

న్యూఢిల్లీ, సెప్టెంబరు 16: సివిల్స్-2016 ప్రిలిమ్స్ ఫలితాలను యూపీఎస్సీ గురువారం విడుదల చేసింది. గత నెల 7వ తేదీన నిర్వహించిన ప్రిలిమ్స్‌కు దేశవ్యాప్తంగా వేలాది మంది అభ్యర్థులు హాజరయ్యారు. కాగా మెయిన్ ఎగ్జామినేషన్ కోసం ఈ అడ్మిట్ కార్డు, టైం టేబుల్‌ను పరీక్షకు రెండు వారాల ముందు www.upse.gov.in వెబ్‌సైట్‌లో ఉంచుతారు. ఇదే.. వెబ్‌సైట్‌లో మెయిన్‌కు అర్హత సాధించిన అభ్యర్థుల కోసం అక్టోబరు 7 నుంచి 20 వరకు దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి. ప్రిలిమ్స్ ఫలితాలను యూపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చు.